# జోగిపంతులు తిరిగి రాలేదు


కథ

తల్లావఝ్ఝల పతంజలి శాస్త్రి

ఎవరో ఏ కొండమీదో యేకి ఒదిలేసిన పెద్ద దూది పింజెల మబ్బులు తడవకుండా చెర్లో పడ్డాయి. చెరువు కలవరపళ్లేదు. అట్లానే అవి నీటి మీద తేల్తున్నాయి. ఒక అర డజను మంది రంగు రంగు బట్టల్లో, వాటి మధ్య తళుక్కుమనే గాజు సున్నాలతో, ముందు మూడు ఒంటెలతో వంకర గీతమల్లే చెరువు పక్క నుంచి వెళ్తూ ఆగిపోయారు. నోళ్లు చప్పరిస్తున్నాయి ఒంటెలు. గీత ముక్కలై ముగ్గురు బంజారా స్త్రీలు నీటి దగ్గిరికి వెళ్లేరు. మబ్బులు అలల మీంచి చెదిరిపోయాయి. మూడో అంతస్తు బాల్కనీలోంచి జోగిపంతులు వాళ్లనే చూస్తున్నాడు. ముఖం మీద నీళ్లు చల్లుకుంటున్నారు ఆడవాళ్లు.

"అదేవిటి, బుట్ట లాక్కోండి. నిలబడిపోయారేవిటీ?" అందావిడ. చెరువు పక్క నుంచి ఊడిపడి కిందికి చూశాడతను. కూర్లవాడు బుట్టలో కూరలు వేశాడు. జోగిపంతులు తాడుతో బుట్ట పైకి లాగుతున్నాడు. బుట్ట నిండా కూరలు. సొరకాయ ముక్క, బెండకాయలు, వంకాయలు, కొత్తిమిర, కరివేపాకు, మూడు ములక్కాడలు, ఆకు కూర. కొత్తిమిర కట్ట బొటన వేలంత. తీసి వాసన చూశాడు పంతులు. ముక్కులో పెట్టుకుంటేగానీ అదేవిటో తెలీడం లేదు. ఆయనకి భార్యకంటే బెండకాయ కూరంటే ఎలా చేసినా ఇష్టవే. రిటైరవకముందు కాశీ వెడితే బెండకాయ అక్కడ వదిలెయ్యమని సలహా ఇచ్చిందామె. "ఛస్తే వదల్ను. ఇంకా నయం. నే బతికేదే దానికోసం". ఓ దేవుడూ, దెయ్యవూ లేదుగదా అనుకుందామె. బెండకాయలు రెండు తీశాడతను. ములక్కాయల్లా ఉన్నాయి. బెండకాయలు వంటింట్లో వేగుతూంటే ఇల్లంతా పరిమళం వ్యాపించేది. ఆకలి రగిలేది. "బెండకాయలు ఉల్లిపాయలు తగిలించి వేయించు. చుక్కకూర పప్పు చెయ్యి. చల్ల మిరపకాయలున్నాయా?" అన్నం ఉడుకుతున్నా ఇల్లంతా కమ్మదనం అలుముకునేది. పప్పు వేయించి మరీ ఉడకేసేది అమ్మ. చిన్నప్పుడంతా అదే ఊపిరి పోసుకున్నాడతను. ఇప్పటికీ ఆ పరిమళం నరాల్లో ఎక్కడో ఉండిపోయింది. తిండి మీద ఇష్టం, ఇష్టంగా తినడం, హాయిగా అరగడం, కమ్మటి బువ్వ కడుపుకీ మనసుకీ ఇచ్చే గొప్ప ఆనందం ఎటో ఎగిరిపోయింది. పెరట్లో, పక్కనా కూరపాదులుండేవి. వాటికి నీరు పొయ్యడం, పురుగు పట్టకుండా చూసుకోడం, వంకాయలు జాగ్రత్తగా తెంపడం, పొట్లకాయలకి రాయితాడు కట్టడం, కరివేపాకు తెంపుతోనో జోగిపంతులు పెరిగేడు. తాతగారికి కూరగాయలు పెంచడం ఇష్టం. ధనియాలు మడితో చల్లడం, పందిరి వెయ్యడం నేర్పించాడాయన. జోగిపంతులు తండ్రి బతికున్నంత కాలం అద్దె ఇళ్లలో ఉండిపోయాడు. దూరం అయినాసరే పెరడు బాగా ఉన్న ఇల్లు వెదికేవాడాయన. ఓసారి పాదులన్నీ పెరిగి బాగా కాపుకొచ్చింతరవాత అల్లుడు బదిలీ అయి వస్తున్నాడు ఇల్లు ఖాళీ చెయ్యమన్నాడు ఇంటాయన. లేత వంకాయలు కొత్తిమిర కారంపెట్టి ఆ రోజు ఉదయమే వేసింది అమ్మ. మంచి విత్తనాలు వెతికి తెచ్చుకున్నాడాయన. ఇల్లు ఖాళీ చేశాడు. ("చూడండి ఆయనొచ్చేలోగా. ఎవర్నో ఒకర్ని పంపించి మొక్కలకి నీళ్లు పోయించండి") "ఈనగాచి నక్కలకి పెట్టినట్టయింది" అంది అమ్మ. "పోనిద్దూ, వాళ్లూ వాళ్ల పిల్లలూ మంచి కూరలు తింటారు. అదో ఆనందం" అన్నాడాయన.


మధ్యాహ్నం భోజనం చేస్తూ "ఏవిటే ఈ బెండకాయలు, చెక్కముక్కల్లా ఉన్నాయి" అన్నాడు జోగిపంతులు. అన్ని కూరలూ



'ఒకేలా ఏడుస్తున్నా' యందావిడ. "దిక్కుమాలిన బెండకాయలు కూడా అయిత్రిడు విత్తనాలే. "మొన్న రావుడు తెచ్చాడు చూశారా? వంకాయ, టొమాటో కలిపి పుట్టించార్ట. ఇంతకంటే దరిద్రం ఏవేనా ఉందా?" అంది మళ్లీ.

ఏవీ లేదన్నాడాయన. బాల్కనీలోకి వాలుకుర్చీ లాక్కుని రెండు కాళ్లూ స్టూలు మీద ఆనించి పడుకున్నాడు జోగిపంతులు. బయట తెల్లబడుతోన్న ఎండలో నీలంగా కొండలు. కొండల మీంచి గాలి మధ్యలో అపార్ట్‌మెంట్లని చుట్టబెట్టి వేడెక్కి బాల్కనీలోకి తెరలు తెరలుగా పడుతోంది. నాలుగేళ్ల క్రితం బాల్కనీలోంచి చూస్తే గోల్కొండ కనిపించేది. మధ్యలో అక్కడక్కడ నీలపు చెరువులూ, చెట్లూ, పచ్చగడ్డి కప్పుకున్న ఎత్తుపల్లాలు కళ్లకి చల్లగా ఉండి ఒంటి మీద పచ్చిక మొలిచేది. జోగిపంతులుగారు రిటైరయి వచ్చిన నాలుగేళ్లలో ఇరవై పెద్ద చెరువుల్ని నీలం కాయితల్ని చింపి అవతల పారేసినట్టు పారేసి ఇళ్లు కట్టేరు. జూన్ ఒకటో తేదీ సాయంకాలానికి

బంగాళాదుంపల మీద బుట్ట పెట్టి ఆమె వేపు చూశాడాయన. నవ్విందామె. ఆమె మెడ సన్నటి చెమట పొరతో మెరుస్తోంది. బలమైన భుజాల చర్మం రవిక చేతికింద, భుజానికీ మెడకీ మధ్య అదిమి పెట్టినట్టుంది. తలకి ఓ పక్క నల్లటి సిగలో చిన్నమల్లె చెండు. పెద్ద బొట్టు కింద చిన్న పచ్చటి పచ్చ బొట్టుతో, కాటుక పులుముకున్న కళ్లతో తెల్లగా నవ్వుతూ చూసిందామె. పంతులు నోరు నవ్వుతో విశాలంగా విస్తరించింది.



కొండల మీంచి నల్లటి మబ్బులు కడుపుతో ఉన్న పెద్ద తాబేళ్లలా మెల్లిగా నగరంవేపు కదిలేవి. వర్షాకాలం బాల్కనీలో నుంచునే వాడతను. చల్లటి సూదుల్లాంటి తెల్లటి జల్లు. శరీరాన్ని తడువుకుంటే పరవశంగా తడిసిపోయేవాడతను. ఒళ్లు గగుర్పొడిచి కళ్లు మూసుకుని మొలకలెత్తేవాడు పంతులు. ఎదురుగుండా వేడి తార్రోడ్డు అవతల నాలుగు అపార్ట్‌మెంట్లు సిమెంటు చెట్లలా మొలిచాయి. వర్షం ఆగిన తరవాత కొండల వేపు నడిచేవాడతను. సన్నటి కొండ కాలువలు కలకల మంటూ ఇంకా చెరువుల్లో కలుస్తున్నాయి. చెరువులు నిండి ఏదో విచిత్రమైన తడివాసన గుండెల్ని నింపుతుంది. రెండ్రోజుల్లో గుట్టలు, మైదానం, చెరువు ఒడ్డునా రంగు రంగుల లేత పూలమొక్కలు తలెత్తుతాయి. నీటి స్పర్శతో ప్రాణం పోసుకుని బయట పడతాయి. కళ్లు తెరిచి మళ్లీ బయటికి చూశాడు పంతులు. కూరల వంటి కూరలు, ఇళ్లలాంటి ఇళ్లు, మనుషుల్లాంటి మనుషులు. నగరం నైట్ క్లబ్‌లా రాత్రి బాగుంటుంది. పగలు వెల వెలబోతుంది. నిద్దరొచ్చేసింది.

మర్నాడుదయం మావిడిపళ్ల బండివాడొచ్చేడు. అపార్ట్‌మెంటులో అందరూ తోట మీద పడ్డారు. పసుపుపచ్చగా మెరిసిపోతున్నాయి పళ్లు. మంచి ఫ్రెంచి పరిమళంలాగ కొత్తపల్లి కొబ్బరి మావిడిపండు పిండిన చెయ్యి రోజంతా పరిమళించేది. కేజీల లెక్కన అమ్ముకుని బండి ఖాళీ చేసుకున్నాడు వాడు. తోట ఖాళీ అయిపోయింది. నాలుగు పళ్లు తీసుకుని ఏ ఊరి పళ్లయ్యా అన్నాడు జోగిపంతులు. 'ఎరిక లేద్సారూ'. ముక్కలు కోసి పళ్లెంలో పెట్టింది ఇల్లాలు. "కోసినా వాసన రావడం లేదు చూశావా" "ఏదో మందు పెట్టి ముగ్గబెట్టి ఛస్తున్నారట. అయినా ఇంక అన్ని కాలాల్లో మావిడి పళ్లు దొరుకుతాయట గదా? ఇంతంత ఖరీదులుండవేమో".

"అమెరికాలో ఓ పాపిష్టి కంపెనీ ఉంది. వాళ్లు ఆవులకీ గేదెలకీ బాగా కండ పట్టడానికీ, పాలు ఎక్కువ ఇవ్వడానికీ ఇంజక్షన్లు చేస్తారు. ఆ వేధవ పాలు తాగిన మనుషుల ఆరోగ్యం ఎలా ఉంటుందో ఎవరికీ తెలీదు. ఏ కాలంలో పండే పళ్లని ఆ కాలంలోనే తినాలి. ఆ కాలంలో పండితేనే రుచిగా, ఆరోగ్యంగా ఉంటాయి. పైగా మావిడిపండు కోసం, మరో పండు కోసం, కూరగాయల కోసం ఎదురుచూడ్డంలో ఎంత ఆనందం ఉంటుంది? చూసి చూసి గట్టిగా రెండు నెల్లు పండే సీతాఫలాల కోసం ఎగబడతాం. ఏం? నేరేడు పళ్లు ఎన్నాళ్లు వస్తాయి? ఈ సంతోషాన్ని చంపేసి ఎప్పుడూ అన్ని కాలాల్లో పళ్లు దొరకడంలో ఆనందం లేదు, ఆరోగ్యం లేదు, రుచి ఎలాగూ లేదనుకో. ఇదొక దరిద్రపు కాలం. వెధవలు కొంత మంది కలిసి కొన్ని లక్షల వరి వంగడాల్ని నాశనం చేశారు. ఒక్కో భూమిలో..."

"నాకు వసుంది. మొదలుపెట్టారంటే కష్టం".

పంతులు ఓ ముక్క నోట్లో పెట్టుకుని బాల్కనీలోకి వెళ్లి కూచున్నాడు. చటుక్కున ఆయనకెందుకో చిన్నతనంలో తాతగారి పొలంలో తిన్న ఈతపళ్ల రుచి నోటికి తగిలింది. ఏదో రుతువు

కూరగాయల తోట మీద రోజూ పక్షుల్లా వాలుతున్నారందరూ. ఆమె లావుపాటి వేళ్లతో కూరల్ని కదిలించి గుప్పిళ్లనిండా తీసి తూచి వేస్తుంది. వాళ్లు కడుపునిండా నవ్వుతో వెళ్లిపోతారు. బాల్కనీల్లో, కిటికీ పక్కనా కూచుని ఎవరు పలకరించినా, కనిపించినా మావిడల్లం రుచిలా చిరునవ్వుతున్నారు ఒక రుతువు ప్రవేశించింది.

మారిన స్పృహ. వర్షంలో తడిసిన లేత అరిటాకు ఒంటి మీద పడ్డట్టయింది. ఉదయం కాఫీ కప్పూ పేపరుతో బాల్కనీలో కూచోబోతూ బయటికి చూశాడు జోగిపంతులు. ఉదయం ఇంకా వేడెక్కలేదు. ఎదురుగా కట్టిన సిమెంటు పెళ్ల వేపు చూసి చటుక్కున ఆగిపోయాడాయన. కళ్లజోడు తీసి తుడుచుకుని మళ్లీ చూశాడు.

ఎదురుగుండా రోడ్డు అవతల రెండు అపార్ట్‌మెంట్ల మధ్య ఇరుకు జాగాలో చిన్న తాటాకు పందిరి. దాని కింద ఎవరో స్త్రీ. పంతులు కళ్లు పెద్దవయ్యాయి. ఆమె ముందు దజను పైగా పెద్ద తాటాకు బుట్టల్లో కూరగాయలు. కొన్ని పందిరికి వేలాడుతున్నాయి. కూరగాయల కొట్టు!! కళ్లు నులుముకుని చూసినా కొట్టు అలాగే ఉంది. అప్పుడే ఇద్దరాడవాళ్లు బుట్టలు పట్టుకుని తయారయ్యేరు. 'తులసీ' అని అరిచేడు జోగిపంతులు. సరిగ్గా నిమిషంలో బనీను తగిలించుకుని బుట్ట తీసుకుని లిఫ్టు కోసం ఆగకుండానే కిందికి జారిపోయాడు పంతులు. ఇద్దరాడవాళ్లా నవ్వు మొహాలతో బుట్టలు తీసుకుని వెళ్లిపోయారు. బంగాళాదుంపల మీద బుట్ట పెట్టి ఆమె వేపు చూశాడాయన. నవ్విందామె. ఆమె మెడ సన్నటి చెమట పొరతో మెరుస్తోంది. బలమైన భుజాల చర్మం రవిక చేతికింద, భుజానికీ మెడకీ మధ్య అదిమి పెట్టినట్టుంది. తలకి ఓ పక్క నల్లటి సిగలో చిన్నమల్లె చెండు. పెద్ద బొట్టు కింద చిన్న పచ్చటి పచ్చ బొట్టుతో, కాటుక పులుముకున్న కళ్లతో తెల్లగా నవ్వుతూ చూసిందామె. పంతులు నోరు నవ్వుతో విశాలంగా విస్తరించింది. కూరలన్నీ అతని కళ్లలో పడ్డాయి. ఆమె వేపు చూశాడు పంతులు. నవ్వుతూ తల ఊపుతూ అతని వేపు చూసింది. ఆమె చల్లటి చూపుల్లో కాసి పండినట్టున్నాయి కూరలు. తెల్ల కుందేలు పొట్టలా సొరకాయ. పచ్చగా నూగుతో బెండకాయల రాసి. నీలపు చిట్టి వంకాయలు, కరివేప, కొత్తిమిర సన్నటి గాలి వీచినప్పుడల్లా పరిమళిస్తున్నాయి. రెండు చేతులతో కూరలన్నీ తడిమేడు పంతులు. కూరల కింద నుంచీ చేతులు పెట్టి కిందికీ పైకీ పోశాడతను. ఇద్దరూ గోగు పువ్వుల్లా నవ్వుకున్నారు.

"ఎక్కణ్నించి వచ్చేవు నువ్వు?"

చెయ్యెత్తి కొండల వేపు చూపించిందామె. అట్లాగే ఆమె వేపు తలాడించాడతను.

"ఇవన్నీ ఎక్కడివి, నువ్వు పండించావా?" తలూపిందామె.

"తిరుగుతా ఉంట. ఈణ్నించి మరోకాడికి. ఆణ్నించి ఇంకో కాడికి. మొత్తం ఇత్తనాలేస్తాపోతా ఉంట".

కూచున్నాడు జోగిపంతులు. పాలపొట్టల్లాటి సొరకాయలు చూస్తూ, కరివేపాకు బుట్టలో లోతుగా చెయ్యి పెట్టి మాట్లాడుతున్నాడతను. వాళ్ల మధ్య పొలాలు కూరగాయల మళ్లూ పరుచుకున్నాయి. అతను వేరయిపోయాడు. తరవాత ఇంట్లో బెండకాయలు వేగుతుంటే ఇల్లంతా సున్నితమైన సువాసన. చిన్న పిసరు బెల్లం తగిలించి ఆమె కరివేపాకు పచ్చడి చేసింది. పులుసు కళపెళ ఉడకబెట్టే సమయానికి జోగిపంతులు ఎన్నో ఎత్తుపల్లాలతో చెరువు గట్ల కింద చెరువుల చెంత వ్యాకోచించి పాదులా వ్యాపించాడతను. కూరగాయల తోట మీద రోజూ పక్షుల్లా వాలుతున్నారందరూ. ఆమె లావుపాటి వేళ్లతో కూరల్ని కదిలించి గుప్పిళ్లనిండా తీసి తూచి వేస్తుంది. వాళ్లు కడుపునిండా నవ్వుతో వెళ్లిపోతారు. బాల్కనీల్లో, కిటికీ పక్కనా కూచుని ఎవరు పలకరించినా, కనిపించినా మావిడల్లం రుచిలా చిరునవ్వుతున్నారు ఒక రుతువు ప్రవేశించింది. మధ్యాన్నాలు ఒక్కోసారి చిలగడ దుంపలు వంటింట్లో కాల్తుంటే పిల్లలందరూ గాలిపటాలై పోతున్నారు.

జోగిపంతులుగారు ఉదయ సాయంత్రాలు కూరల పందిరికిందే ఉంటున్నాడు. వాళ్లిద్దరూ ఎక్కువసేపు మాట్లాడుకోరు. అతని చేతులెప్పుడూ కూరగాయల్నీ ఆకుకూరల్నీ తడుముతూంటాయి. సగం ఖాళీ అయిన బుట్టల్లో మళ్లీ నింపుతూంటారు. ఆ కూరల బుట్టల వెనక ఆమె పెద్ద సీతాకోక చిలుకలా రెక్కలల్లార్చుస్తూ ఎగిరిపోడానికి సిద్ధంగా ఉన్నట్టుంటుంది. ఆమె నిరంతరం చూస్తూండడం వల్లనేమో ఆకుకూరలు. కూరగాయలు ఎప్పుడూ వాడిపోవు. చీకటి పడగానే వెళిపోతుందామె. ఆమె రావడం, పోవడం ఎవరూ చూడలేదు. అట్లా ఎండ పరుచుకుంటూండగా ఆమె పందిరి కింద మొక్కధాతుల అధిష్ఠాన దేవతలా ప్రత్యక్షం అవుతుంది.

"ఇక్కణ్నించి ఎక్కడికి వెళ్తావు" అన్నాడు పంతులు ఒక రోజు.

"తెలవదని చెప్తి గదా".

"మళ్లీ ఎప్పుడొస్తావు?"

"వస్తనో రానో తెలవదు".

అవునన్నట్టు తల ఊపేడు జోగిపంతులు. ఆమె నవ్వింది. ఒకరోజు కూరగాయలతో పాటు రామచిలుకని తెచ్చిందామె. కాసేపు ఆమె భుజం మీద కాసేపు పంతులుగారి నెత్తి మీద బొత్తాల్లాంటి కళ్లు తిప్పుతూ తోట పరిచింది. ఉన్నట్టుండి పచ్చగా ఎగిరి బాల్కనీలన్నీ చుట్టి అరిచి వచ్చింది. పిల్లలందరూ వచ్చి మాట్లాడి వెళ్లేరు. ఓ పాప జామకాయ ముక్క అరచేత్తో పెట్టింది. పిల్లల మొహాలు, కళ్లు వెలిగిపోయాయి. వాళ్ల భుజాల మీదా, తలల మీదా వాలింది రామచిలుక. ఒక పాప చూసి చూసి అడిగింది.

"కూర్ల ఆంటీ, దీని అమ్మ ఎక్కడుంది?"

"ఆ కొండ్లెనక తోటల్లో".

"దీన్ని నాకిస్తావా, పెంచుకుంటా".

"నిన్ను పెంచుకుంట. మీ యమ్మ నాకిస్తదా?"

పాప కళ్లు సైకిలు చక్రాలంతయిపోయి అంది.

"ఊహూ".

అందరూ నవ్వేరు. పాప వాళ్ల అన్నయ్య వివరించేడు.

"మమ్మీలాగే వాళ్ల మమ్మీ ఏడుస్తుంది".

అర్థమైందన్నట్టు తల ఊపింది పాప. ఒకరోజు ఉదయం కూర్లమ్మ అంది.

"ఇంగ రాను. ఎల్లిపోతన్నాను".

"ఎటువేపు వెళ్తావు?" అన్నాడు జోగిపంతులు.

ఒక అర్ధ చంద్రాకారంలో చెయ్యి తిప్పిందామె. మేపులో అయితే ఆ అర్ధ చంద్రాకారంలో నాలుగు తెలంగాణా జిల్లాలున్నాయి. అతను తల ఊపేడు. జూన్ నెలలో వచ్చే ఆకు కూరల గురించి చెప్పిందామె. ఓ నల్లటి మాట్లాడే విత్తనంలాగుంది ఆమె అనుకున్నాడు జోగిపంతులు. ఆమె కాసేపు వర్షంలో నిలబడితే చెట్టయిపోతుంది. ఆమె వేపు కళ్లనిండా చూస్తూ నవ్వేడాయన.

సంధ్యవేళ కరుగుతూండగా కూరల పందిరి దగ్గిరికి వెళ్లేడు జోగిపంతులు. రాత్రి ఎంత పొద్దుపోయినా పంతులు తిరిగి రాలేదు. ఉదయం కూడా రాలేదు. నిజానికి తరవాత ఎప్పుడూ జోగిపంతులు తిరిగి రాలేదు.